


# ప్రజాజ్యోతి

## నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం। 8। జూన్। 2025 పేజీలు 3


## పండుగ శుభాకాంక్షలు తెలిపిన అలీ షబ్బీర్

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 7:** కామారెడ్డి పట్టణంలోని కోర్ట్ ఆవరణలో గల ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ చేసి అందరికి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని బక్రీద్ పండుగ విశ్వమానవాళికి అందిస్తున్నదని తెలిపారు. బక్రీద్ పండుగ భక్తి,త్యాగం,కరుణ,విశ్వాసం అనే గొప్ప గుణాలను ప్రజల్లో పెంపొందిస్తుందని అన్నారు.

సకల మతవిశ్వాసాలను,సంప్రదాయాలను గౌరవిస్తూ రాష్ట్రంలో దేశంలో పాలన కొనసాగాలని పేర్కొన్నారు. అన్నివర్గాల ప్రజలు శాంతియుతంగా కలిసిమెలసి జీవించేలా,గంగా జమునా తహజీబ్‌ను కాపాడుకుంటూ అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని అల్లాతో ప్రార్థించానని అన్నారు. తెలంగాణ ఆధ్యాత్మిక పరంపరను కొనసాగాలని అల్లా దయ ప్రజలందరిపై ఉండాలని,ప్రజలంతా సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# భక్తిశ్రద్ధలతో బక్రీద్

ఫొటోలు.. ఎల్లారెడ్డి జూన్ 7 ( ప్రజా జ్యోతి)









# కేడీ.. బీడీ టేకేదార్

**3**

## అతడి నిర్వాకం.. ఒక మహిళతో కలిసి ఉడాయింపు

## సుమారుగా రెండు లక్షల రూపాయల కూలి సొమ్ము చెల్లించకుండా బీడీ కార్మికులకు టోకరా?

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7



# ఆరోగ్యానికి అల్లనేరేడు

**3**

## పోషకాలు మెండు

## షుగర్ కు దివ్య ఔషధం

ఎల్లారెడ్డి జూన్ 7 ( ప్రజా జ్యోతి)



## వ్యక్తి అదృశ్యం

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి 7.** కామారెడ్డి పట్టణం, ఎన్జీవోస్ కాలనీ లోని అక్షర స్కూల్ దగ్గరలో నివాసం ఉంటున్న తొడుపునూరి మహేష్ ( 46 ) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునేవాడిని ఈ వ్యక్తి సిద్దిపేట నుండి కామారెడ్డికి వచ్చి గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే ఉంటున్నాడు. భార్యాభర్తల గొడవ కారణంగా భార్య తన పుట్టింటికి వెళ్ళిపోగా, ఒక్కడే కామారెడ్డిలో నివసిస్తున్నాడు. అయితే తేదీ 2-6-2025 నాటి నుండి అతని ఫోన్ కి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ రావడంతో, అతని తండ్రి అయిన తోడుపునూరి జయప్రకాష్ శనివారం వచ్చి, కామారెడ్డి లో అతను నివసిస్తున్న ఇంటి వద్దకు వెళ్లి చూడగా, ఇంటికి తాళం వేయబడి ఉంది. అతను ఎక్కడికి వెళ్లినాడని ఆచూకీ లభించనందున పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా, మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. ఇతని ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ 8712686145, 8712666242 ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి తెలపగలరనీ పట్టణ పోలీసుల పేర్కొన్నారు.



## లక్ష్యాలను పెట్టుకుని ఉన్నత స్థాయికి చేరాలి

-ఎస్సై డి. స్రవంతి ..

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** విద్యార్థి దశలోనే ఒక మైలు రాయిని ఎంచుకొని జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని చేరుకునేంతవరకు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ముందుకు సాగాలని దోమకొండ ఎస్సై డి. స్రవంతి అన్నారు. కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ముదాం శ్రీవల్లి పదవ తరగతిలో 566 మార్కులు సాధించింది. శ్రీవల్లి భిక్కనూరు మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో పదవ తరగతి పూర్తి చేసింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన సందర్భంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో విద్యార్థి శ్రీవల్లిని ఎస్సై శాలువా తో సత్కరించి అభినందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ అనుకున్న గోల్ ను రీచ్ అయ్యేంతవరకు కష్టపడాలన్నారు. సాధించాలనే తపన దృఢంగా ఉంటే అనుకున్నది జీవితంలో తప్పకుండా చేరుకోగలమని సూచించారు. ఎంతటి వడిదడుగులు వచ్చిన చదువులో ముందుండాలని, కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీధర్, కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, వెంకటేశ్వర్లు, స్వామి పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా పటిష్ట భద్రతా ఏర్పాట్లు

- ప్రధాన కూడళ్ళు, మసీదుల వద్ద పికెట్స్ ఏర్పాటు
- ఉదయాన్నే ప్రార్థనలతో ప్రారంభమైన పండుగ జిల్లావ్యాప్తంగా ప్రశాంత వాతావరణం
- జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం కామారెడ్డి పట్టణంలోని ప్రధాన ఈద్గాలు, మసీదులను జిల్లా ఎస్పీ స్వయంగా సందర్శించారు. అర్ఫత్ మసీద్ ఈదుగా, ఇస్లాంపూర్, గొల్లవాడ, ఇంద్రనగర్ కాలనీ, బాంబే కాలనీ, శైలాని బాబా కాలనీ, బతుకమ్మకుంట, అశోక్ నగర్, విద్యానగర్ ప్రాంతాల్లో ఉన్న మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగలను సుఖ:సంతోషాల నడుమ, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ఒకరి మత సాంప్రదాయాలను మరొకరు గౌరవించాలని ఎస్పీ సూచించారు. ముస్లింల త్యాగనిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక బక్రీద్ పండుగ అని అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండగ జరుపుకుంటున్న ముస్లింల కు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎస్పీ వెంబడి ఏఎస్పీ. చైతన్య రెడ్డి కామారెడ్డి, కామారెడ్డి ఎస్ హెచ్ ఓ చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



**నాగిరెడ్డిపేట్,జూన్07(ప్రజాజ్యోతి):** మండల పరిధిలో బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. మండలంలోని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఉదయం ఊరేగింపుగా మసీదులు,ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్బంగా అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారు పేరుగా ఈ పర్వదినాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. బక్రీద్ వేడుకలు ప్రజల మధ్య శాంతి సామరస్యాన్ని, సోదర భావాన్ని పెంచుతుంది అన్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు.





# షబ్బీర్ అలీకి బక్రీద్ పండగ శుభాకాంక్షలు

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** బక్రీద్ పండుగ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావ్ , లీగల్ సెల్ చైర్మన్ దేవరాజ్ గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ భగవంతుడు షబ్బీర్ అలీ కి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వారు మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలు తేవాలని వారి కోరికలు నెరవేరాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పండ్ల రాజు, జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు ఐరేని సందీప్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడుగుల శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ రామ గౌడ్, ఎర్రవాటి శ్యామ్ గౌడ్ కిరణ్. తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో ఘనంగా బక్రీద్ వేడుకలు



**ఎల్లారెడ్డి జూన్ - 7 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి పట్టణంలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముందుగా బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఉదయమే నూతన వస్త్రాలను ధరించి చిన్నా పెద్దలు అందరూ కలిసి పట్టణంతో పాటు గ్రామాల పొలిమేరల్లోని ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఎల్లారెడ్డి పట్టణంలోని ఈద్గా వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు,ముస్లిం సోదరులకు ఆలింగనం చేసుకుంటూ ప్రత్యేక ప్రార్థనల అనంతరం పండుగ శుభాకాంక్షలు తెలిపారు. త్యాగానికి ప్రతీకగా ఇస్లాం మతస్తులు జరుపుకునే పవిత్ర పండుగ (ఈద్ ఉల్ అజ్ హా) అని అన్నారు. భక్తిని, త్యాగ గుణాన్ని బక్రీద్ పండుగ చాటి చెబుతుందన్నారు. తమకు కలిగిన దాంట్లో నుంచే ఇతరులకు పంచి పెట్టడాన్ని మించిన దాతృత్వం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ పండుగ కలిగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతరం సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పట్టణంలో గట్టి బందోబస్తు నిర్వహించారు.

# కేడీ..బీడీ టేకేదార్?

**అతడి నిర్వాకం.. ఒక మహిళతో కలిసి ఉడాయింపు**

**సుమారుగా రెండు లక్షల వేతనాలు చెల్లించకుండా బీడీ కార్మికులకు టోకరా?**

**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి జూన్ 7.** బీడీ కార్మికులకు రావాల్సిన డబ్బులను ఇవ్వకుండా.. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో గల 3వ నంబర్ బీడీ సెంటర్ టేకెదార్ ..ఓ మహిళతో ఉడాయించాడని సమాచారం స్థానికంగా కలకలంరేపుతోంది.. విషయానికొస్తే.. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలో గల 3వ నంబర్ బీడీ సెంటర్ నిర్వాహకుడు, టేకెదార్ బీడీ కట్టలు సరిగా లేవని బీడీ మహిళా కార్మికులను వేధిస్తుంటాడు. తనకు అనుకూలమైన మహిళలతో వివాహేతర సంబంధాలు కొనసాగిస్తున్నాడు. తనకు సహకరించని వారి పట్ల కక్ష పూరితంగా వ్యవహరిస్తుంటాడు అతడే మునీం. తంబాకు తూకంలో మోసం చేయడం, సూటిపోటి మాటలతో వేధిస్తుంటాడు. అయితే ఇలా అతడి బాగోతాలు వెలుగుచూసినప్పుడు యజమాన్యం వేరే ప్రాంతానికి బదిలీ చేస్తుంది. ఏ సెంటర్ కు పంపినా అతడిది మారదు. అక్కడ కూడా మహిళలను పరిచయం చేసుకుని వారి పేదరికం మాటున మాయమాటలు చెప్పి లొంగదీసుకుంటాడని ఆరోపణలున్నాయి. అతడిపై ప్రధాన ఆరోపణ.. మనువాడి సహజీవనం చేస్తాడని సమాచారం.. ఇప్పటికే అతనికి ముగ్గురు భార్యలు, మూడో భార్య కు ఒక కూతురు ఉందనీ సమాచారం, మూడో నెంబర్ బీడీ సెంటర్ లో కార్మికులకు డబ్బులు దాదాపు రెండు లక్షల పై మాటే అతని నుండి రావాల్సి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు.

### బీడీ కార్మిక సంఘాలు ఎక్కడ?

బీడీ కార్మికుల కోసం పోరాడుతామని బీడీ కార్మికుల నుండి ప్రతి సంవత్సరం డబ్బులు వసూలు చేసుకుని వెళ్తున్న బీడీ కార్మిక సంఘాలు చోద్యం చూస్తున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా బీడీ యాజమాన్యం ఆతని పై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీడీ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.



# ఆరోగ్యానికి అల్లనేరేడు

**పోషకాలు మెండు**

**షుగర్ కు దివ్య ఔషధం**



**ఎల్లారెడ్డి జూన్ 7 ( ప్రజా జ్యోతి)** కొంచెం తీపి మరికొంచెం వగరుగా ఉండే అల్లనేరేడు పండ్ల సీజన్ వచ్చేసింది. మార్కెట్‌లో నిగనిగలాడుతూ నోరూరిస్తున్నాయి. వీటిని ఇష్టపడని వారుండరంటే అతిశయోక్తికాదు. అల్లనేరేడు పండ్లు ఆరోగ్యానికి మేలు చేకూరుతాయని వైద్యులు కూడా చెబుతున్నారువేసవిలోన ప్రత్యేకంగా లభించే అనేక పండ్లు, కూరగాయలు ఉన్నాయి. ఈ సమయంలో ఇవి తప్పనిసరిగా తీసుకుంటే రుచిని ఆస్వాదించడంతో పాటు ఆరోగ్యాన్నిపొందవచ్చు. ఇక ఎండాకాలంలో పోషకాలు అధికంగా ఉండే పండ్లలో నేరేడు లేదా జామూన్ ఒకటి. దీనిని ఇంగ్లీషులో ఇండియన్ బ్లాక్‌బెర్రీ అని పిలుస్తారు. తీపి, పులుపు, వగరు కలగలసిన రుచిని కలిగి ఉండే ఈ పండులో ఆస్ట్రింజెంట్, యాంటీ-డ్యూరిటిక్ వంటి లక్షణాలు ఉంటాయి. తక్కువ కేలరీలు, ఎక్కువ శక్తిని అందించే నేరేడు పండు లేదా విత్తనాల పొడిని క్రమం తప్పకుండా అధిక బరువు మొదలుకుని మధుమేహం వరకూ ఎన్నో సమస్యలు తొలగిపోతాయి. మరి, వేసవిలో నేరేడు తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాం.జామున్ ఊబకాయాన్ని నియంత్రిస్తుంది మరియు ముఖ కాంతిని పెంచుతుంది, ప్రతిరోజూ తినడం వల్ల ఈ 5 ప్రయోజనాలు లభిస్తాయి

**జీర్ణవ్యవస్థ**

నేరేడు పెద్ద మొత్తంలో ఫైబర్ ఉండటం వల్ల మలబద్ధకం, అజీర్ణం, కడుపు సమస్యలు తొలగిపోతాయి. ఇందులోని పోషకాలు పేగులను ఆరోగ్యంగా ఉంచి జీర్ణక్రియ సక్రమంగా నిర్వహించేలా ప్రోత్సహిస్తాయి. మంచి జీర్ణక్రియ కోసం నేరేడును ఉప్పుతో కలిపి తీసుకుంటే చాలా మంచిది.

**చర్మం, జుట్టు**

నేరేడు పండ్లలో ఉండే విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు మొటిమల సమస్యను తగ్గించి చర్మాన్ని మెరిసేలా చేసేందుకు సహాయపడతాయి.దీనితో పాటు బ్లాక్‌బెర్రీలను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల జుట్టు రాలడం ఆగిపోయి దృఢంగా మారుతుంది. మీ చర్మ రంగు సహజ కాంతితో వెలిగిపోవాలంటే బెర్రీల గుజ్జును ఫేస్ మాస్క్‌గా ఉపయోగించండి.

**బరువు తగ్గడం**

జామూన్ పండ్లలోని తక్కువ కేలరీలు, అధిక ఫైబర్ కంటెంట్ ఆకలిని నియంత్రించి బరువు తగ్గేందుకు సహకరిస్తాయి. వీటిని రెగ్యులర్‌గా తింటే జీవక్రియను మెరుగుపడుతుంది. బరువు తగ్గాలనేది మీ లక్ష్యమైతే రోజూ అల్పాహారం కోసం బెర్రీలు తినవచ్చు. నేరేడు తీసుకోవడం వల్ల శరీరం రోజంతా ఉత్సాహంగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యం**

నేరేడు ఉండే పొటాషియం, యాంటీఆక్సిడెంట్లు రక్తపోటును నియంత్రించడంలో, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. దీన్ని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు సమతుల్యంగా ఉంటాయి. ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి బెర్రీలను క్రమం తప్పకుండా తినండి.

**మధుమేహం**

బెర్రీలలో ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. దీని విత్తనాలలో ఉండే జాంబోలిన్, జాంబుసిన్ వంటి పదార్థాలు ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంలో సహాయపడతాయి. షుగర్ నియంత్రించడానికి బ్లాక్‌బెర్రీ విత్తనాలను ఎండబెట్టి దాని పొడిని తయారు చేయండి. తర్వాత ఈ పొడిని ఒ క గ్లాసు నీటిలో కలుపుకుని తాగండి. క్రమం తప్పకుండా ఇలా తాగతే షుగర్ సులువుగా కంట్రోల్ చేయవచ్చు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా కొర్ర శ్రీను నాయక్

**నాగిరెడ్డిపేట్,జూన్7(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా మెల్లకుంట తండా గ్రామానికి చెందిన శ్రీను నాయక్ నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా ఎంపిక చేసినందుకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ప్రతి కార్యకర్తను ముందుకు తీసుకెళ్లే విధంగా నా బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తానని అని తెలిపారు.





# ఆలయ అభివృద్ధికి విరాళం అందజేత

**మాచరెడ్డి ప్రజాజ్యోతి జూన్ 7.** మాచారెడ్డి మండలం చుక్కాపూర్ గ్రామ అటవీ ప్రాంతంలో గల శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అభివృద్ధికి రంగోల్ల నరసారెడ్డి లత దంపతులు శనివారం ఆరెపల్లి వాస్తవ్యులు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చుక్కాపూర్ నందు అభివృద్ధి కార్యక్రమాలు గురించి తమ వంతు సహాయం గా 10116 రూపాయలను సమర్పించినారు వారికి దేవస్థానం తరపున స్వామి వారి శేష వస్త్రాలతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ కమలాకర్ రెడ్డి, మరియు ఈవో శ్రీధర్ రావు, అర్చక బృందం పాల్గొని వారికి స్వామివారి ఆశీస్సులు అందజేయడం జరిగినది.